**శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం**

**అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ**

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**06-08-2026 నుండి 12-08-2026**

**గత మూడు రోజుల వాతావరణం**

గత మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో మబ్బులతో కూడిన ఆకాశం కొనసాగడంతో పాటు చిరుజల్లులు మరియు తేలికపాటి వర్షాలు నమోదయ్యాయి. దీంతో పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 30°C నుండి 31°C మధ్య, కనిష్ట ఉష్ణోగ్రతలు 23°C నుండి 24°C మధ్య నమోదయ్యాయి.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 30 నుండి 31 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**మొదటి రోజు (06/08/2026 08:30 గంటల నుండి 07/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. " బలమైన ఉపరితల గాలులు (30—40 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**రెండవ రోజు (07/08/2026 08:30 గంటల నుండి 08/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (30—40 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.

**మూడవ రోజు (08/08/2026 08:30 గంటల నుండి 09/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (30-40 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**నాలుగవ రోజు (09/08/2026 08:30 గంటల నుండి 10/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." హెచ్చరికలు లేవు.

**ఐదవ రోజు (10/08/2026 08:30 గంటల నుండి 11/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." హెచ్చరికలు లేవు.

**కూరగాయలు**

- కూరగాయల తోటల్లో భారీ వర్షాల అనంతరం 12–24 గంటలలోపు అదనపు నీరు పూర్తిగా బయటకు వెళ్లేలా సరైన నీటి పారుదల ఏర్పాటు చేయాలి. దీని ద్వారా వేరు కుళ్లు, వడలు తెగులు మరియు పోషకాల నష్టాన్ని నివారించవచ్చు.
- వర్షం పడిన వెంటనే నీటిపారుదల, కలుపు తీయడం లేదా ఇతర అంతర సేద్యపు పనులు చేయకూడదు. నేలలోని అదనపు తేమ తగ్గి, పొలం పనులకు అనుకూలంగా పొడిగా మారిన తరువాత మాత్రమే ఈ పనులు చేపట్టాలి.
- టమాట మరియు తీగజాతి కూరగాయల పంటలకు కర్రలు లేదా తాళ్లతో ఊతం ఏర్పాటు చేయాలి. దీంతో బలమైన గాలుల వల్ల మొక్కలు నేలకూలకుండా రక్షించవచ్చు.
- నర్సరీలో నారు కుళ్ళు తెగులు నివారణకు, లక్షణాలు కనిపించిన వెంటనే మెటలాక్సిల్ + మ్యాంకోజెబ్ 72% WP @ 2.5 గ్రాములు/లీటరు నీరు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రాములు/లీటరు నీరు కలిపి నర్సరీ మడులలో డ్రెంచింగ్ చేయాలి.
- అధిక తేమ మరియు తరచూ కురిసే వర్షాల వల్ల ఆకు మాడు తెగులు, ముదురు ఆకు మాడు తెగులు, బ్యాక్టీరియల్ ఆకు మచ్చ తెగులు, పక్షి కన్ను (ఆంత్రాక్నోస్) తెగులు, బూజు తెగులు, బూడిద తెగులు మరియు పండ్ల కుళ్లు వంటి తెగుళ్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వర్షం లేని సమయంలో మ్యాంకోజెబ్ 75% WP @ 2 గ్రాములు/లీటరు నీరు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 50% WP @ 3 గ్రాములు/లీటరు నీరు కలిపి నివారణ చర్యగా పిచికారీ చేయాలి.
- పంటలను తరచూ పరిశీలిస్తూ పేను బంక, తెల్లదోమలు, తామర పురుగులు, పచ్చ దోమ, కాయతొలిచే పురుగులు మరియు ఆకు తొలిచే పురుగుల ఉధృతిని గమనించాలి. రసం పీల్చే పురుగుల పర్యవేక్షణ మరియు నియంత్రణ కోసం ఎకరాకు 20 పసుపు రంగు మరియు 20 నీలం రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలి.
- పురుగుల ఉధృతి ఆర్థిక నష్ట స్థాయిని (ETL) మించినప్పుడు, ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL @ 0.3 మి.లీ./లీటరు నీరు లేదా థియామెథాక్సామ్ 25 WG @ 0.25 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- టమాటా మరియు మిరప పంటల్లో కాయతొలిచే పురుగుల నివారణకు, ఎకరాకు 5 ఫెరోమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేయాలి. అలాగే పురుగు సోకిన కాయలను సేకరించి నాశనం చేయడం ద్వారా పురుగు వ్యాప్తిని తగ్గించవచ్చు.
- **మిరప (నర్సరీ దశలో డ్యాంపింగ్ ఆఫ్ నిర్వహణ – తక్కువ వర్షపాత పరిస్థితులలో నిర్వహణ పద్ధతి)**
    - 15–20 సెం.మీ. ఎత్తైన, నీరు నిల్వ కాకుండా ఉండే నర్సరీ మడులను ఏర్పాటు చేయాలి. విత్తనాలను ట్రైకోడెర్మా ఆస్పెరెల్లం @ 10 గ్రా./కిలో విత్తనం లేదా క్యాప్టాన్/థైరమ్ @ 3 గ్రా./కిలో విత్తనంతో శుద్ధి చేయాలి. డ్యాంపింగ్-ఆఫ్ లక్షణాలు కనిపిస్తే మెటలాక్సిల్ + మ్యాంకోజెబ్ (రిడోమిల్ గోల్డ్ MZ 68 WG) @ 2.5 గ్రా./లీటరు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రా./లీటరు ద్రావణంతో నర్సరీ మడులను డ్రెంచింగ్ చేయాలి. నీరు నిల్వ కాకుండా సరైన నీటి పారుదల కల్పించాలి.
    - నర్సరీలో వరుసల పద్ధతిలో విత్తనాలు వేయాలి. దీని వల్ల మొక్కలు సమానంగా పెరగడంతో పాటు గాలి ప్రసరణ మెరుగుపడి నిర్వహణ సులభమవుతుంది. (బ్లాక్ త్రిప్స్ మరియు చిల్లీ లీఫ్ కర్ల్ వైరస్) ను తట్టుకొనే హైబ్రిడ్లను ఎంపిక చేయాలి. అర్క తేజస్వి హైబ్రిడ్ సాగుకు సిఫారసు చేయబడుతుంది.

పండ్లు

- **మామిడి**
    - ఆకుగూడు కట్టే పురుగుల గూళ్లను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ./లీ. లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. పిచికారీ చేయాలి.
    - కాండం తొలుచు పురుగు ఉన్నట్లయితే, గట్టి ఇనుప తీగను కాండం లోపలికి చొప్పించి బయటికి లాగి చంపివేసి, రంధ్రాలలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. మందును 1 మి.లీ. నీటికి కలిపిన ద్రావణాన్ని లేదా పెట్రోలు లేదా అల్యూమినియం ఫాస్పైడ్ బిళ్లలను వేసి, బంకమట్టితో మూయాలి.
    - కొత్తగా వచ్చే చిగురులపై సూక్ష్మధాతు పోషకాల లోపాలు తలెత్తే అవకాశం ఉన్నందున, లీటరు నీటికి 2 గ్రాముల ఫార్ములా–4 సూక్ష్మధాతు పోషక మిశ్రమాన్ని కలిపి పిచికారీ చేయడం ద్వారా ఈ లోపాలను నివారించవచ్చు.
- **జామ** - టీ దోమ మరియు గజ్జితెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండుపుల్లలను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోత్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
- **సీతాఫలం** - నేలలో తగినంత తేమ ఉన్నట్లయితే, బాగా చివికిన పశువుల ఎరువు (50 కిలోలు) మరియు వేప పిండి లేదా ఆముదం పిండి (1 కిలో)తో చెట్టు పాదులో వేయాలి.
- **నిమ్మ మరియు బత్తాయి**
    - బత్తాయి మరియు నిమ్మలో పరిపక్వతకు వచ్చిన 'అంబే బహార్' (జనవరి–ఫిబ్రవరిలో పూత, జూలై–ఆగస్టులో కోత) పంటను కోయాలి.
    - నిమ్మలో సిట్రస్ క్యాంకర్/గజ్జి తెగులు గమనించినట్లయితే, తెగులు సోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేయాలి. కాపర్ ఆక్సిక్లోరైడ్ 50 WP @ 30 గ్రా. + స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రా.ను 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

- **నేరేడు** - చెట్ల చుట్టూ నీరు నిల్వకుండా డ్రైనేజ్ ఏర్పాటు చేయాలి. అధిక తేమ ఉన్న సమయంలో తోటలను తరచూ పరిశీలించి పురుగులు, తెగుళ్లను గుర్తించాలి. సిఫార్సు చేసిన ఎరువులు మరియు మొక్కల సంరక్షణ చర్యలను వర్షాల మధ్య వచ్చే పొడి రోజుల్లో చేపట్టాలి.భారీ వర్షాలు లేదా బలమైన గాలుల వల్ల దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి తొలగించాలి. దీంతో వ్యాధుల వ్యాప్తి తగ్గుతుంది.

ఔషధ మరియు సుగంధ మొక్కలు

- **పసుపు**
  - యూరియా 50 కేజీలు మరియు పోటాష్ 25 కేజీలు ఒక ఎకరాకు పై పాటుగా చల్లుకోవాలి.
  - మెటలాక్సిల్ + మాంకోజెబ్ (2.0 మీ.లి/ఒక లీటరుకు ) ఉండే విదంగా మొక్కల మొదళ్ళ దగ్గర పోసుకోవడం గాని లేదా డ్రిప్ ద్వారా ఇవ్వడం ద్వారా దుంప కుళ్ళుని నివారించవచ్చు.
- **అల్లం**
  - యూరియా 54 కేజీలు ఒక ఎకరాకు పై పాటుగా చల్లుకోవాలి.
  - మెటలాక్సిల్ + మాంకోజెబ్ (3.0 గ్రా /ఒక లీటరుకు ) ఉండే విదంగా మొక్కల మొదళ్ళ దగ్గర పోసుకోవడం గాని లేదా డ్రిప్ ద్వారా ఇవ్వడం ద్వారా దుంప కుళ్ళుని నివారించవచ్చు. వేప పిండిని 200 కేజీలు ఒక ఎకరాకు ఉండే విదంగా పైపాటుగా చల్లుకుని నీరందించడం ద్వారా దుంప కుళ్ళుని అరికట్టవచ్చు.
- **ఆయిల్ పామ్**
  - వర్షాకాలంలో ముందు జాగ్రత్తగా కొమ్ము పురుగు నివారణకు ప్రొపికోనాజోల్ + డైఫెనోకోనాజోల్ @ 1 మి.లీ./లీటర్ లేదా కార్బెండాజిమ్ + మాంకోజెబ్ @ 3 గ్రా./లీటర్ + స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ @ 2 గ్రా./లీటర్ మిశ్రమంతో ద్రావణాన్ని తయారు చేసి, మొక్క మొవ్వ భాగం గెలల మీద మరియు పాదు భాగంలో తడిచేలాగా పిచికారి చెయ్యాలి.
  - గానోడెర్మాతెగులుసోకిన ఆయిల్ పామ్ మొక్కలకు ఈ క్రింది పద్ధతులలో చికిత్స చేయాలి: ప్రొపికోనజోల్ (ఒక్కో ఆయిల్ పామ్ మొక్కకు 40 లీటర్ల నీటిలో 80 మి.లీ. మందుకలిపి) తో నేలను తడపడం, పైరాక్లోస్ట్రోబిన్ + టెబుకోనజోల్ (100 మి.లీ. నీటిలో 10 మి.లీ.) తో కాండానికి ఇంజెక్షన్ చేయడం, మరియు కాండానికి శస్త్రచికిత్స చేసి, ఆ తరువాత కార్బెండాజిమ్ + మాంకోజెబ్ (1 లీటరు నీటిలో 10 గ్రాములు) పేస్టులా పూయాలి.
  - సంచి పురుగు, ఆకు సాలెపురుగు మరియు గొంగళి పురుగుల నివారణకు, లాంబ్డా సైహలోత్రిన్‌ను లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

పూలు

- **బంతి** - ఆకుల కింది భాగంలో నల్లటి మచ్చలు ఉన్నాయేమో గమనించాలి. ఎడతెరిపి లేని వర్షాల వల్ల బూజు తెగులు ఎక్కువైతే, మాంకోజెబ్ (0.25%) మందును పిచికారీ చేయాలి.
- **చామంతి** - మొక్క మొదట్లో వేగంగా పెరిగే పిలకలను తుంచి వేయాలి. దీనివల్ల మొక్క శక్తి అంతా రాబోయే శరదృతువులో మొగ్గలు బాగా తొడగడానికి ఉపయోగపడుతుంది. వర్షాకాలపు అధిక తేమ వల్ల ఆకుల కింది భాగంలో చేరే పేనుబంక పురుగులను నిరంతరం గమనించి, ముందు జాగ్రత్త చర్యగా 1% వేపనూనె ను లీటరు నీటికి 5మిల్లి లీ. చొప్పున పిచికారీ చేయాలి.
- **గులాబీ** - భారీ వర్షం కురిసిన వెంటనే పూల కొమ్మలను మెల్లగా ఊపాలి. దీనివల్ల కొమ్మలపై నిలిచిన వర్షపు నీటి బిందువులు కిందపడిపోయి, నల్లమచ్చ తెగులు మరియు బూడిద తెగులు వంటివి వ్యాపించకుండా ఉంటాయి.